నాతో ఒక సువార్తీకుడు ఏమిని చెప్పాడంటే, ఆయన ఒక చర్చిలో పనిచేయు పాస్టరు గారు తాను వ్యభిచరించినట్లు, రక్షణ కోల్పోయినట్లు కాబట్టి తాను నరకమునకు పోనున్నట్లు చెప్పాడని నాతో చెప్పాడు. నేను ఎప్పుడూ చెప్పలేదు ఏమని అంటే "ఒకసారి రక్షింపబడినట్లయితే ఎప్పటికి

రక్షింప బడినట్లే" ఎందుకంటే మీరు మీ యొక్క రక్షణను పోగొట్టుకుంటారు. కాని ఎన్నో చర్చీలు బోధించే విధానము ఇది కాదు. నన్ను స్పష్టంగా చెప్పనివ్వండి.

దేవుడు నన్ను ఒక చిన్న చర్చిలో మాట్లాడుటకు పంపాడు. నేను "రక్షణ పనివారలు" అనే విషయంపై మాట్లాడదామనుకొన్నాను. కానీ పరిశుద్ధాత్మ నన్ను కొన్ని ప్రశ్నలు వేయమని చెప్పింది. నేను వారిచ్చిన సమాధానములు విని దిగ్భ్రాంతి చెందాను.

నేను వేదికపై నిలబడి అడిగాను, "ఒక మనిషి ఆ ద్వారముల గుండా ప్రవేశించి ఈ మార్గము ద్వారా నడచుచూ, రక్షణ పొందుటక మీరు కోరిన ఏ పని ఐనా యీ బలిపీఠం వద్ద చేయుటకు సిద్ధపడగా, అతడు రక్షణ పొందుటకు తగినవాడా?

అందుకు వారు "ఔను" అన్నారు.

నేను అడిగాను "ఈ వ్యక్తి మరుసటి వారం చర్చికి రానట్లయితే అతడు ఇప్పటికి రక్షింపబడినవాడేనా?"

అందుకు వారు "ఔను" అన్నారు.

నేను మళ్లీ అడిగాను "ఐతే అతడు మరుసటి నెల మొత్తం చర్చికి రానట్లయితే?"

అందుకు వారు తటపటాయించి "ఔను" అన్నారు.

నేను మళ్లీ అడిగాను "ఐతే ఇతడు మరల మూడు నుండి ఆరు నెలల వరకు తిరిగి రాకపోతే?"

అప్పుడు వారు అన్నారు "కాదు"

నేనడిగాను, "అతడు చర్చికి రానందున రక్షింపబడినవాడు కాదు" అందుకు వారు అన్నారు, అతడు రక్షింపబడిన వాడు కాదు, ఎందుకంటే అతడు దేవుని బాటలో నడవ లేదు కాబట్టి.

భౌతికంగా రక్షణ పొందని ప్రజల ముందు నేను ఉన్నట్లుగా భావించాను. ఈ ప్రజలు క్రియల ద్వారా నరకము నుండి రక్షణ పొందగలమని నమ్ముచున్నారు. బైబిలు ఏమి చెబుతుందంటే.

ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక 2:8 "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినది ఆదు, దేవుని పరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనక ఎవడును అతిశయపడ వీలులేదు."

ఇక్కడ మనం చూడవలసింది ఏమంటే ఎవరు దేవుని గృహములోను, దేవుని సామ్రాజ్యంలో ఉన్నారు.

మత్తయి సువార్త 5:19లో ఈ విధంగా వ్రాయబడి ఉంది. "కాబట్టి యీ యాజ్ఞలలో మిగుల అల్పమైన ఒక్కదానినైనను మీరి, మనుష్యులకు అలాగున చేయ బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో మిగుల అల్పుడనబడును. అయితే వాటిని గైకొని బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో గొప్పవాడనబడును."

ఈ లేఖనాల్లో ఒక నియమాన్ని చూస్తున్నాము, దేవుని ఆజ్ఞలను ఆయన చిత్తమును అనుసరించనివాడు, దేవుని సామ్రాజ్యము నుండి విసిరి వేయబడడు కాని "వాడు దేవుని సామ్రాజ్యములో అతి తక్కువ వాడుగా" పిలవబడతాడు. ఎందుకని? ఎందుకంటే ఏసుక్రీస్తు యొక్క రక్తము అవిధేయతను నరకము నుండి రక్షణ కొరకు వచ్చినపుడు దానిని కప్పియుంచును.

**పాత్రలు:**

2 తిమోతి 2:19-21 నందు ఈ విధంగా వ్రాయబడి ఉంది.

"అయినను దేవుని యొక్క స్థిరమైన పునాది నిలుకడగా ఉన్నది.

--ప్రభువు తనవారిని ఎరుగును అనునదియు

--ప్రభువు నామమును ఒప్పుకొను ప్రతివాడును దుర్నీతి నుండి తొలగిపోవలెను.

అనునదియు దానికి ముద్రగా ఉన్నది. గొప్ప యింటిలో వెండి పాత్రలును బంగారు పాత్రలును మాత్రమే గాక కరప్రియు, మంటివియు కూడ ఉండును. వాటిలో కొన్ని ఘనతకును, కొన్ని ఘనహీనతకును వినియోగింపబడును. ఎవడైనను వీటిలో చేరక తన్ను తాను పవిత్రపరచుకొనినయెడల వాడు పరిశుద్ధపరచబడి, యజమానుడు వాడుకొనుటకు అర్హమై ప్రతి సత్కార్యమునకు సిద్ధపరచబడి, ఘనత నిమిత్తమై పాత్రయై యుండును."

ఇక్కడ మనం ఏమి చూస్తామంటే దేవుని గృహంలో ఘనతకు పాత్రము కాని పాత్రలు. 19వ వాక్యం ఏమి చెబుతుందంటే దేవుని నామమును ఘనపరచినవాడు రక్షించబడును. అట్టివారు అవిధేయతనుండి తొలగిపొమ్మని, విధేయులుగా ఉండమని. కాని అట్టివారు దేవుని గృహము నుండి విసరివేయబడరు, ఎప్పుడంటే వారు చట్ట నిబంధనలను అతిక్రమించనపుడు. వారు ప్రభువును అపవిత్రపరచబడిన పాత్రలుగా ఉండి అదే గృహంలో ఉండరు. దేవుని న్యాయ విధులను అతిక్రమించుటకంటే అధికారపూరితమైన అనుమతా? కాదు. ఈ లేఖనాల్లో ఈ విషయం స్పష్టంగా చెప్పబడింది. దేవుడు మనలను ఘనపరచబడు పాత్రలుగా ఉండుటకు ఆయనకు తగినవారముగా ఉండుటకు పిలిచాడు. అపోస్తలుడైన పౌలు రోమీయులకు వ్రాసిన పత్రిక 3:31లోమనము క్రైస్తవులుగా దేవుని న్యాయ విధులను పాటించవలసినవారమై యున్నాము అని.

దేవుడు మనలను ఆయన ముందు న్యాయ ప్రవర్తన గలవారిగా నడవమని కోరుతున్నాడు. కానీ పాపపు క్రియలు మన పరలోక రక్షణను పోగొట్టజాలవు. బైబిల్ స్పష్టంగా చెబుతుంది. మనమందరము పాపులము కావుననే తగ్గింపబడినవారము. రక్షణ పొందిన పిమ్మట పాప క్రియలు చేయనివారు ఒక అడుగు ముందుంటారు. పాప క్రియల వలన నీవు నీ పరలోక రక్షణను పోగొట్టుకొనజాలవు. ఉదాహరణకు కొరింథియులకు వ్రాసిన 1వ పత్రిక 5వ వాక్యం, అపోస్తలుడైన పౌలు ఈరింతిలో ఒక చర్చిలో ఒక వ్యక్తి పాపక్రియను గురించి మాట్లాడుచూ 5 "క్రీస్తును గూర్చిన సాక్ష్యము మీలో స్థిరపరచబడినందున ఆయన యందు ప్రతి విషయములోను, అనగా సమస్త ఉపదేశములోను సమస్త జ్ఞానములోను ఐశ్వర్యవంతులైతిరి." ఆ వ్యక్తి అతని యొక్క రక్షణను పోగొట్టుకొనజాలడు. అతడు అతనియొక్క వంశాన్ని, తన శరీర సంబంధమైన దానిని పోగొట్టుకొన్నాడు.

అతడు పునరుజ్జీవము పొందుట మీరు చూడగలరు. కాని అతని ఆత్మకాదు. అతడు తన రక్షణ క్రియలకు సంబంధించిన ఆత్మకు సంబంధించిన భౌతిక సంబంధ క్రియలను చేసియుండలేదు. పౌలు ఏమని చెబుతున్నాడంటే "ప్రభువైన యేసు దినమందు వాని ఆత్మ రక్షింపబడునట్లు శరీరేచ్ఛలు నశించుటకై మన ప్రభువైన యేసుక్రీస్తు నామమును మీరును, నా ఆత్మయు మన ప్రభువైన యేసు క్రీస్తు బలముతో కూడి వచ్చినపుడు, అట్టి వానిని సాతానునకు అప్పగింపవలెను."

యేసు రక్తము, శిలువకు యిరువైపుల గల మన పాపములను కప్పి యుంచును. అందును గురించి మనము రక్షణ పొందిన వారమైతిమి. ఆయన రక్తము ఒక వ్యక్తి యొక్క రక్షణ అనుభవమును కప్పియుంచదు. అప్పుడు మీరు, యేసు క్రీస్తు దేవుని బలిపీఠము పైన గల పాపములను కప్పియుంచుటలో అసంపూర్ణమైన క్రియలను చేసినాడని మీరు అందురు.

దేవుడు ఎల్లప్పుడు తన ఆజ్ఞలను పాటించమని కోరాడు, ఎందుకంటే ఒక వ్యక్తి పాపం చేసినట్లయితే అది మరణకరమైన పరిస్థితులను ఆవ్యక్తికి కలుగచేస్తుందని ఆయనకు తెలుసు. ఆయన మనలను ప్రేమిస్తున్నాడు, మన విషయంలో ఆ విధంగా జరగకుండునట్లుగా కోరుకొంటున్నాడు. కాబట్టి వెనకకు వెళ్ళి ఆ సువార్తీకుడు నేను నరకమునకు పోవుచున్నాను అని చెప్పినపుడు నేను ఆయనతో "పూర్తిగా కాదు" అని. ఆ వ్యక్తి వ్యభిచరించుటవల్ల అవిధేయమైన పాత్ర అయినప్పటికీ, ఇప్పటికీ అతడు ప్రభువు గృహంలో ఉన్నాడు.

## మనము క్రీస్తును ఎందుకు అంగీకరించాలి?

ఈ మినిస్ట్రీ అడగబడింది. ఈ విధమైన ఒప్పుదల ఏమిటి?

"అవును ఏసు దేవుని కుమారుడని నేను నమ్ముతున్నాను మరియు దేవుడు ఆయనను చనిపోయినవారి నుండి లేపినాడని కూడా నేను నమ్ముతున్నాను కానీ ఆయన మన పాపముల కొరకు చనిపోయినాడు అన్న విషయం నేను నమ్ముటలేదు. నేను (మేమంతా) నా/మా పాపములకొరకై తీర్పును గురించి ఎదురుచూచుచున్నాము."

అపోస్తలుడైన పౌలు రోమీయులకు వ్రాసిన పత్రిక 10:9లో ఈ విధంగా చెప్పాడు "యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు". పౌలు ఈ సందర్భంగా మనకు ఏమని బోధిస్తున్నాడంటే, మన ఒప్పుదలయుందు యేసు ఎవరు మరియొక వ్యక్తి ముందు నిర్ణయించుకోవాలని, ఈ పని చేసేటప్పుడు మన హృదయంలో దేవుడు ఆయనను మృతులలోనుండి లేపెనని నమ్మాలి. నిజంగా యేసు ఎవరు అనే విషయం ప్రకటించుట సాధ్యపడదు అంతేగాక అయినను దేవుడు మృతులలోనుండి లేపెనను మాటలను విశ్వసించము. నేను ఈ విషయం గట్టిగా చెబుతున్నాను, న్యాయ సూత్రములను తెలుసుకొనకుండా ఈ మాటలను నేను ఒప్పుకోను (దేవుడు ఆయనను మృతులలోనుండి లేపెనని నేను నమ్ముతాను) దయచేసి అర్థం చేసుకోండి, ఒక వ్యక్తి యేసు నిజంగా ఎవరు అనే విషయం చెప్పగలడు, అంతేగాని ప్రత్యేకంగా యీ మాటలు చెప్పడు. అంతేకాక వారు ఖచ్చితంగా యేసు ఎవరు అనే విషయం చెప్పరు, దేవుడు ఆయనను మృతులలోనుండి లేపెను అను విషయం వారు తెలుసుకొనే వరకు.

నేను వెబ్ సైటులో అనేక మంది ప్రజలను ప్రోత్సహిస్తాను, ముందుకు సాగి వేరొక వ్యక్తి దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెనని నమ్ముచున్నాడా అనే విషయం తెలుసుకోమని. ఈ విధంగా చేయటం వల్ల ఆ వ్యక్తి మనస్సులో యేసు దేవుని కుమారుడు – ప్రపంచాన్ని రక్షించటానికి వచ్చిన రక్షకుడు అనే సరియైన అభిప్రాయం ఆ వ్యక్తి మనస్సులో ఏర్పడుతుంది. ( ఈ కారణము గురించి నీకు తెలుసునా). ఈ వ్యక్తి మన పాపములను యేసు శిలువపై మోసాడన్న విషయం నమ్మడు. యేసు చేసిన ఈ క్రియ ఒక తప్పుడు నమ్మిక, కానీ, నాకు తెలిసినంతవరకు ఆయన ఎవరు అనే విషయం తప్పుడు నమ్మిక కాదు.

ఉదాహరణకు యేసు చేసిన మరియొక తప్పుడు నమ్మికను చూడండి. యేసు స్వస్థత కలిగించ జాలడు అనే మరియొక తప్పుడు నమ్మికను చూడండి. ఎంతో మంది నమ్మికగలవారు ఆయన స్వస్థపరచగలడని నమ్మరు. కానీ, ఒక కారణాన్ని బట్టి నాకు తెలిసిందేమంటే వారు యేసు దేవుని కుమారుడని ఒప్పుకొన్నట్లయితే మరియు దేవుడు ఆయనను మృతులలోనుండి లేపెనని

నమ్మినట్లయితే వారు రక్షింపబడెదరు. (ఆయన ప్రపంచాన్ని రక్షించుటకు వచ్చిన రక్షకుడన్న విషయం ప్రకటించబడినది) వారొక తప్పుడు నమ్మికను కలిగియున్నారు. "అతడు స్వస్థపరచబడు వాడు కాదని" ఆయన వారియొక్క వ్యాధులను శిలువ వద్ద స్వస్థపరచినప్పటికి ఈ అన్యోన్య సంబంధాన్ని గురించి మీరు తెలుసుకొన్నారనుకొంటాను.

మీరు గాని లేక నేను గాని యేసు శిలువ పైన మన కొరకు చేసిన ప్రతియొక్క పనిని నమ్మలేము. ఉదాహణకు దేవాలయంలో ఒకరు త్యాగం చేసుకొనటం జరిగింది. (అర్ధం చేసుకొనలేకపోవుట వలన నామాటలలో), నేను అట్టి దానిని ఒక పాపముగా నమ్ముతాను. యేసు రక్తము ఆ పాపమును కప్పి (అర్ధం చేసుకొనలేక పోవుట అను పాపం), ఆ రకం ఆ ప్రదేశంలో ఈ వ్యక్తియొక్క అర్ధం చేసుకొనలేక పోవుట అను పాపమును కూడా కప్పియుంచుతుంది. మీరు అడగవచ్చు. "అప్పుడు యేసు దేవుని కుమారుడు అని అర్ధం చేసుకొనలేక పోవుట అనే పాపాన్ని ఆ రక్తం ఎందుకు కప్పియుంచదు అని? దేవుడు ఏమని అభిషేకించాడంటే ఒక వ్యక్తి తన మనస్సుతోను హృదయంతోను తప్పనిసరిగా అంగీకరించాలి ఏమని అంటే ఆయన కుమారుడు, ఆయన ఎవరు అనే విషయాన్ని వేరొక వ్యక్తి ముందు దేవునితో నిబంధనల ఒప్పందమునకు వచ్చినట్లయితే ఆ వ్యక్తి యొక్క పాపముల కప్పియుంచబడతాయి.

బైబిలు ఏమి చెబుతున్నదంటే దేవుని పట్ల మన యొక్క విశ్వాసము ఆయన ఉన్నాడనే నమ్మిను కలుగచేస్తుంది. అంత మాత్రాన అంతా ఆయనే అని, అంతా ఆయనే చేశాడని అర్ధం చేసుకొనరాదు. ఆయన ఉన్నాడు – అంతే. నీవు యేసు క్రీస్తు ఉన్నాడని, ఆయన సజీవుడని, ఆయన దేవుని కుడి పార్శ్వమున కూర్చుండియున్నాడని నీవు నమ్మినట్లయితే అప్పుడు ఆయన ఉన్నాడని నీవు నమ్ముతున్నావు. ఇది యేసు ఎవరు అనే విషయానికి వర్తిస్తుందని నేను నమ్ముతున్నాను. రక్షణ ఏ విధంగా వస్తుంది అనే విషయంలో పౌలు బోధించిన విషయాన్ని చూస్తే ఆయనను గురించి సమస్తము, మరియు ఆయన మన గురించి చేసిన అన్ని క్రియలు అర్ధంచేసుకొనవలసి వుంది. ఎవ్వరూ యీ విషయాలు తెలుసుకోరు. సరియైన ఒప్పుదల ఏమంటే నేను పరిశీలించి చూస్తే, యేసు ప్రపంచాన్ని రక్షించుటకు వచ్చిన రక్షకుడని, ఆయన దేవుని కుమారుడని.

రక్షణకు సంబంధించి నాకు కలిగిన దర్శనమును గురించి వెబ్‌సైట్‌లో తెలియచేయటం జరిగింది. నేను నా భార్యను అడిగాను ఏమంటే "నీవు యేసును నీ జీవాహరము అని నమ్మావా?" అని ఇది "ప్రపంచాన్ని రక్షించుటకు వచ్చిన రక్షకుడు" అనే అర్ధం రావటం లేదా? యేసు క్రీస్తు రక్తమునకు సంబంధించి నిబంధన ఏమి చెబుతున్నదంటే ఆయన నీతిమంతమైన రక్తము పాపములను కప్పియుంచుతుంది అని ఈ విషయం ఆయన ప్రపంచాన్ని రక్షించుటకు వచ్చిన రక్షకుడని చెబుతుంది. ప్రశ్న ఏమంటే ఆయన నీ కొరకు మరణించాడా? తప్పనిసరిగా దీనియర్ధం ఆయన ప్రపంచాన్ని రక్షించుటకు వచ్చిన రక్షకుడు అని తెలుపుతుంది.

ఈ విషయాలు అన్నింటిని చెప్పిన మీదట, నేను వ్యక్తిగతంగా నమ్మునదేమంటే ఈ వ్యక్తి ఆయన ఒప్పుదల వలన రక్షించబడినాడని, ఎందుకంటే వారు "ఆయన ప్రపంచాన్ని రక్షించటానికి వచ్చిన రక్షకుడు" అని వారు నమ్మారు. ఐనప్పటికి ఈ వ్యక్తి, ఆయన మన కొరకు అన్ని క్రియలను చేసినాడని నమ్మడు.

కొందరు ప్రజలు యేసు దేవుని కుమారుడు అని నమ్మి ఏమని చెబుతారంటే ఆయన ఒక ప్రవక్త మాత్రమేనని నిజంగా ఆయనెవరో వారిని ఈ విధంగా అడగండి "ఏసు దేవుడని, ఈ

విషయం ఆయన మాంసము వలన తెలియబడుతున్నదని?".

1 తిమోతి 3:16 నిరాక్షేపముగా దైవ భక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నది.

ఆయన నశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను
ఆత్మ విషయమున నీతిపరుడని తీర్పునొందెను
దేవ దూతల కు కనబడెను
రక్షకుడని జనములలో ప్రకటింపబడెను
లోకమందు నమ్మబడెను
ఆరోహణుడై తేజోమయుడయ్యెను

1 యోహాను 4:2,3:

పరలోకమందు ఒక సింహాసనము వేయబడియుండెను. సింహాసనము నందు ఒకడు అసీనుడై యుండెను. ఆసీనుడైనవాడు, దృష్టికి సూర్య కాంతి పద్మరాగములను పోలిన వాడు, మరకతము వలె ఇంద్ర ధనుస్సు సింహాసనమును ఆవరించియుండెను.

## కొందరు ఏసును వారి హృదయములోనికి రమ్మని కోరినప్పుడు, దేవుడు ఏమి చేస్తాడు

ఒకడు దేవుని తన హృదయం లోనికి రమ్మని కోరినప్పుడు దేవుడు అతడి హృదయం లోనికి ప్రవేశించుటను నేను స్వయంగా చూచి అనుభూతి పొందాను. దేవుడు కదులుతాడు ఎందుకంటే ఆ తలుపు తెరవబడి ఉంది. నేను ఆలోచిస్తుంటాను "నేనెవరో దేవుడికి తెలుసా? ఆయన నా ప్రార్థనలకు సమాధానం చెప్పాడు. నేను ఆయనను గురించి ఆలోచించాను అందుకే నేనుసరిగా ఉన్నాను." అది నిజం కాదు అని తెలుసుకొన్నాను. ప్రజలు ఈ అనుభవాలల్లో ప్రేమను చూస్తారు ఎందుకంటే ప్రేమయే దేవుడు కాబట్టి. దేవుడు కదిలి, నీవు అనుభవము పొందకుండినట్లయితే నీవు రక్షింపబడినట్లు అర్థం కాదు. దేవుడి అనుభవాన్ని నేను పొందాను, నేను రక్షింపబడుటకు ముందు ఆయనతో మాట్లాడాను, నా ఆత్మ పునరుజ్జీవము పొందక ముందు మత్తయి సువార్త 7: -23 ఏమి చెబుతున్నదంటే "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని, పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి --ప్రభువా, ప్రభువా, మేము నీ నామమును ప్రవచింపలేదా? నీ నామమును దయ్యములు వెళ్లగొట్టలేదా? నీ నామమును అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు -- నేను మిమ్మును ఎన్నడును ఎరుగను, అక్రమము చేయు వారలారా నా యొద్దనుండి పొందని వారితో చెప్పుదును." ప్రవచనం ఒక బహుమానం వంటిది. యేసు క్రీస్తు ఈ ప్రజలతో మాట్లాడినప్పుడు వారు పరిశుద్ధాత్మ యొక్క ఆ బహుమానమును అనుభవించారు, ఆయన నామము నందుగల శక్తిని కూడా అనుభవించారు. కాని ఏసుక్రీస్తు ఏమన్నాడంటే "నేను మిమ్ములను ఎరుగను."

నేను నరకంలో చూచిన మనిషని పరిశుద్ధాత్మ యొక్క బహుమానమును పొందియున్నాడు. అది జ్ఞానవంతమైన బహుమానము. ప్రతి వ్యక్తి వారి జీవితాలల్లో, వారు రక్షింపబడుటకు ముందు దేవుడు వారి హృదయంలో ప్రవేశించిన అనుభూతిని పొందుతారు. ఎందుకంటే ఎవ్వరూ

పరిశుద్ధాత్మ ప్రేరణ లేకుండా ఏసుక్రీస్తును నమ్మరు. కాబట్టి మనం తెలుసుకోవలసింది. కొందరి హృదయాల లోనికి ప్రవేశించి వారిని కదిలించాడంటే వారు రక్షింపబడినట్లు అర్థము కాదు.

## నీ ఆత్మ ఎప్పుడు పునరుజ్జీవమైంది?

నీ నమ్మికను వేరొక వ్యక్తిముందట ఒప్పుకొనిన పిమ్మట, వాగ్దాన నిబంధనల ప్రకారం నీవు రక్షింపబడినావు. అప్పుడు నీ ఆత్మ పునరుజ్జీవం పొందినట్లు నీవు భావిస్తావు. ఈ భావన ఒక విద్యుత్ మెరుపు వలె గొప్ప అనుభూతిని పొందుతావు. ఎందుకంటే నీవు ఆ అనుభూతిని కలిగియున్నందు వల్ల, నీలో కలిగిన ఈ మార్పు నిజమైనది. ఈ విషయాన్ని గురించి నేను దేవుణ్ణి అడిగినపుడు ఆయన అన్నాడు. "గుర్తింపు లేకనే వెలుతురు చీకటిలోనికి ప్రవేశించదు." నీవు పునరుజ్జీవమైన ఆత్మను కలిగియున్నందున ఏసు క్రీస్తు ఏమన్నాడంటే, మనము ఆశ్చర్యపడవలసిన పనిలేదు. మనము పునరుజ్జీవితులము కావాలి. ఆత్మ పుట్టుకవలన.

యోహాను సువార్త 3:5-7 యేసు చెబుతున్నదంటే:

యేసుక్రీస్తు జవాబిచ్చాడు "ఒకడు నీటి మూలముగాను ఆత్మ మూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. శరీరమూలముగా జన్మించినది శరీరమును ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయునైయున్నది. మీరు క్రొత్తగా జన్మింపవలెనని నేను నీతో చెప్పినందుకు ఆశ్చర్య పడవద్దు."

1. యోహాను 4:15 ఈ విధంగా చెప్పుచున్నది. "యేసు దేవుని కుమారుడని యెవడు ఒప్పుకొనునో, వానిలో దేవుడు నిలిచియున్నాడు, వాడు దేవుని యందున్నాడు."

ఈ లేఖనము ఏమి చెప్పుచున్నదంటే నీ యొక్క ఆత్మ పునరుజ్జీవమైనప్పుడు. అది నీ యొక్క ఒప్పుదల (వేరొకరి ముందు నమ్మికను ఒప్పుకొనుట) అది జరుగుటకు ఇది ఒక్కటియే మార్గము. ఒక వ్యక్తి వినలేక మాట్లాడలేక ఉన్నపుడు, వ్రాత మూలకముగాను, మౌఖికముగాను, చేతి సైగల ద్వారాను, నీవు నోటితోను, వ్రాయుట ద్వారాను, చేతి సైగల ద్వారాను మూడు మార్లు యేసు దేవుని కుమారుడని నమ్మి, దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెను అని రెండు మారులు నా చేతిని ఒత్తవలెను. లేనియెడల చాలా తేలిక నీ నమ్మిక భూమిపైగల వేరొక వ్యక్తి ఎదుట ఒప్పుదల అయినయెడల, దేవుని యొక్క నిబంధన అమలు జరిగి నీ ఆత్మ పునరుజ్జీవమగును. ఈ దిగువ రెండు సాక్ష్యములను పరిశీలించినట్లయితే నీ యొక్క ఆత్మ ఏ విధముగా పునరుజ్జీవమగునో తెలియును.

### నీ ఆత్మ పునరుజ్జీవము పొందినపుడు దేవుడు ప్రత్యక్షంగా చూపుతాడు

ప్రభువు నన్ను ఒక చర్చికి వెళ్లమని చెప్పాడు ఎందుకంటే ఉన్నటువంటి పాస్టరుగారు దేవునికి సంబంధించి రక్షణ విషయములో ఏదో తప్పు జరుగుతున్నదని. ఆ దినమున పాస్టరు గారు అతడు జరుపు విధానమును నాకు చూపినపుడు, దేవుడు నాకు బోధించిన విషయములు కొన్ని ఆయనకు చెప్పాను. నేను ఆయనతో మాట్లాడునప్పుడు ఆయనతో "ప్రభువు నేను నీకు బోధించిన విషయములు చూపగలడు" అని చెప్పాను.

ఈ పాస్టరుగారు ఆయన భార్య దేవుని వాగ్దాన నిబంధన ఏ విధముగా పనిచేసినది అర్థము చేసుకొన్నారు. వారు అవకాశము దొరికినపుడు ప్రజలలో వృత్తి పట్ల విశ్వాసము గూర్చి తెలుపసాగిరి. వారు దీనిని ఫోను ద్వారాను, ప్రజలను కలియుట ద్వారాను బోధించు చుండిరి. ఆ విధంగా

వారు ఎంతో మందికి రక్షణ కల్పించిరి. చర్చి అభివృద్ధి చెందుట జరిగినది. ప్రభువు అనేక మందిని వారి చర్చికి నడుపుచుండెను. ఆ సమయమున మేము దూరముగా ఎందుకు ఉండటం జరిగిందో తెలియదు.

నేను అనుకున్నదానికంటే ముందుగానే దేవుడు రుజువు చేయుదునని వాగ్దానము చేసిన దినము వచ్చింది. దేవుడు ఏ విధంగా రుజువు చూపించబోతున్నాడు అను ఉపాయము మా కనుల ముందు అది జరుగు వరకు నాకు తెలియదు. ఆ పాస్టరు గారు ఆ రోజున మీ జీవితమునకు సంబంధించి ఒక దర్శనము కలిగినవాడై సంఘములోని ఒకరిని మినిస్ట్రిలోనికి రావలసినదిగా కోరినాడు. ఉన్నత వేదికకు ముందు రెండు సమాంతర రేఖలు ఒకదాని వెనుక వేరొకటి ఏర్పడినవి.

పాస్టరు గారు సంఘములో మొదటి వ్యక్తికి బోధించుట ప్రారంభించి వెనుక వరుసలో ఒక యవ్వన స్త్రీ తాను ఇదివరకు ఎన్నడూ చూడని వ్యక్తిని చూచుట జరిగినది. అతడు బోధించుటను ఆపి ఆమెను ముందుకు రమ్మని కోరాడు. ఆమె ఆ ప్రకారం చేసింది. ఆయన అన్నాడు "నేను నిన్ను ఒక ప్రశ్న అడుగుతాను. ఏసు క్రీస్తు నీ పాపముల కొరకు చనిపోయినాడని, దేవుడు ఆయనను మృతులలో నుండి లేపినాడని నీవు నమ్ముచున్నావా?"

ఆమె "అవును" అని చెప్పింది.

ఆయన మరల చెప్పాడు. "అదే నేను కోరుకొనేది" ఆమె వెనుక వరుసకు వెళ్లింది. పాస్టరు గారు ముందు వరుసలోనున్న వారికి బోధించుచున్నాడు. ఈ బాలిక పెద్ద పెద్దగా అరవటం ప్రారంభించింది వెనక వరుస నుండి. ఆమె తాను ఎన్నడూ ఈ విధంగా అరవలేదని ఏమి తప్పుజరిగిందో తెలియదని చెప్పింది. మేము ఒక వ్యక్తిని చూస్తున్నాము. అతడు ఎప్పుడు కేకలు వేయడు, అతడు ఒక చిన్న ప్రశ్నకు పెద్దగా సమాధనము చెప్పాడు. మేమంతా నిజంగా అర్థం చేసుకొన్నదేమంటే, ఆమె ఎందుకు పెద్దగా అరిచిందో రక్షణ పనివారికి తెలుసునని. ఆమె ఆత్మ పునరుజ్జీవనము చెందింది. ఆమె ఆత్మ ఒక కొత్త సృష్టి, కాని ఆమె ఆత్మ ఏమి జరిగినదో అర్థము చేసుకొనలేదు. ఇది చూచిన నేను దేవుడు బహిరంగంగా చర్చిలో చూపిన రుజువును చూచి నిర్ఘాంతపోయాను.

దేవుడు ఆ రుజువును ఎంత తేలికగా చూపాడు. ఈ విషయం తేలికగా అర్థంచేసుకొనగలవారు ఏమి జరుగుతుందో ప్రత్యక్షంగా చూచారు. ఎవరు నిజంగా అర్థంచేసుకొనలేరో ఏమి జరిగినదో తెలుసుకొనలేక పోయారు.

## నీ ఆత్మ పునరుజ్జీవనము పొందిన పిదప మరియొక రుజువు

నా స్నేహితుడు ఒకరికి పినతండ్రి ఉన్నాడు. ఆయన క్యాన్సరు వ్యాధితో బాధ పడుచున్నాడు. మేమంతా ఒక పురుషుల సమావేశంలో ఉన్నాము. బోధకుడు తన ప్రసంగాన్ని ముగించి, మీలో ప్రసంగించదలచుకొన్నవారెవరైనా ఉన్నారా? అని అడిగాడు. నా స్నేహితుని పినతండ్రి ముందు వరుసలో ఉన్నాడు. ఆ బోధకుడు నీవు రక్షింపబడినావా? అని అడిగాడు. బోధకుడు ఆయన క్యాన్సరు వ్యాధి స్వస్థత కొరకు ప్రార్థనచేసి, వరుసలో తరువాత వ్యక్తి వద్దకు వెళ్లాడు. నా స్నేహితుడు తన పినతండ్రిని భుజముపై తట్టి "వెళ్లి మొదటి వ్యక్తితో యేసు ప్రభువు అని నేను చూశాను" అని చెప్పమన్నాడు.

నా స్నేహితుని పినతండ్రి వెనకకు తిరిగి వచ్చి నేను ఉండియున్న అనుకూల స్థానమునకు వచ్చినాడు. అతడు తాను చూచిన మొదటి వ్యక్తి వద్దకు వెళ్లలేదు, చివరిగా ఒక వ్యక్తి వద్దకు వెళ్లి

ఈ విధంగా చెప్పాడు "ఏసు క్రీస్తు ప్రభువు" అని. అతడు ఆ విధంగా చెప్పినపుడు, అతడు సజీవముగా వచ్చి తన భార్య వద్దకు వెళ్ళి ఆమెతో ఈ విధంగా అన్నాడు "యేసు క్రీస్తు ప్రభువు".అని అతడు ఆ విధంగా చెప్పినపుడు, అతడు సజీవముగా వచ్చి తన భార్య వద్దకు వెళ్లి ఆమెతో ఈ విధంగా అన్నాడు "యేసు క్రీస్తు ప్రభువు."

ఈ కథ ఇంతటితో పూర్తి కాలేదు. సమావేశము ముగిసిన పిమ్మట దారిలో నా స్నేహితుడు అతని పినతండ్రిని ఈ ప్రశ్న వేశాడు. "దేవుని పరిశుద్ధాత్మ నీ శరీరాన్ని ఎప్పుడు ప్రవేశించింది?".

ఆయన సమాధానం చెప్పాడు. "నేను ఆ వ్యక్తితో ఏసు క్రీస్తు ప్రభువు" అని చెప్పినప్పుడు.

వాస్తవంగా జరిగిన విషయమేమంటే అతడి ఆత్మ పునరుజ్జీవమయినది ఎప్పుడంటే ఆయన వేరొక వ్యక్తి ముందు ఒప్పుదల అయిన క్షణమున మేము ఆ వ్యక్తిని గురించి మరల మరల ప్రార్ధన చేసినప్పుడు కాదు. నా స్నేహితుడు తన పినతండ్రితో "మత్తయి సువార్త 10:32 లో చెప్పిన విధంగా యేసు క్రీస్తు వాగ్ధాన నిబంధన ఆయన విషయములో జరిగినదని చెప్పియున్నాడు.

## నీటి యందు బాప్తిస్మము అంటే ఏమిటి? అది ఎందుకు?

ప్రపంచంలో మత పరంగా ఎన్నో సిద్ధాంతాలున్నాయి "నీటి యందు బాప్తిస్మము" ఇచ్చుటను గురించి. మేము ప్రత్యేకము అని చెప్పుకొనుటకు కొందరు చెప్పే విభజనకు ఉపయోగపడే పరికరాలు. ఇది కొత్త సిద్ధాంతమేమి కాదు, ఎందుకంటే అపోస్తలుడైన పౌలు మొట్టమొదటిగా చర్చిలో ఎదుర్కొని పరిష్కరించిన విషయం.

1 కొరింధీయులకు వ్రాసిన పత్రిక 1:11-18 ఏమి చెప్పుచున్నదంటే "నా సహోదరులారా, మీలో కలహములు కలవని మిమ్మును గూర్చి క్లోయె యింటివారివలన నాకు తెలయవచ్చెను. మీలో ఒకడు - నేను పౌలు వాడను ఒకడు - నేను అపొల్లోవాడను, మరియొకడు--నేను కేఫావాడను, ఇంకొకడు--నేను క్రీస్తువాడను అని చెప్పుకొనుచున్నారని నా తాత్పర్యము.

క్రీస్తు విభజింపబడియున్నాడా? పౌలు మీ కొరకు సిలువ వేయబడెనా? పౌలు నామమున మీరు బాప్తిస్మము పొందితిరా? నా నామమున మీరు బాప్తిస్మముపొందితిరని యెవరైనను చెప్పకుండునట్లు, క్రీస్తునకును, గాయికును తప్ప మరి యెవరికిని నేను బాప్తిస్మమియ్యలేదు, అందుకై దేవునికి కృతజ్ఞాతాస్తుతులు చెల్లించుచున్నాడు. సైఫను ఇంటివారికిని బాప్తిస్మమిచ్చితిని, వీరికి తప్ప మరి ఎవరికైనను బాప్తిస్మ మిచ్చితినేమో నేనెరుగను. బాప్తిస్మమిచ్చుటకు క్రీస్తు నన్ను పంపలేదు గాని, క్రీస్తు యొక్క సిలువ వ్యర్ధము కాకుండునట్లు వాక్చాతుర్యము లేకుండా సువార్త ప్రకటించుటకే ఆయన నన్ను పంపెను. సిలువను గూర్చిన వార్త, నశించుచున్న వారికి వెర్రితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి."

పై లేఖనములలో మనిషి తన తెలివితేటలలో చేసినటువంటి విభజనలు గురించి చూశారా. నేను ఆ విధంగానే ఆశిస్తున్నాను. అపొస్తలుడైన పౌలు కూడా ఇక్కడ ఏమిచెబుతున్నాడంటే, ఇది అంతయు శిలువ శక్తికి వ్యతిరేకముగా ఏర్పడినదని చెబుతున్నాడు. ప్రపంచంలో కొన్ని సిద్ధాంతాలు ఏమి చెబుతున్నాయంటే నీవు తప్పనిసరిగా నీటి యందు బాప్తిస్మము తీసుకోవాలని, లేనిచో నీవు నరకానికి పోవుదువు అని. ఇది అంతా శిలువ శక్తికి వ్యతిరేకముగా జరుగుతుంది ఎందుకంటే నీటి యందు బాప్తిస్మము ఇచ్చుట క్రీస్తు శిలువ ముందు జరుగుతుంది.

క్రైస్తవులమైన మనము ఒక చిన్న విషయం తెలుసుకోవాలి, ఏమంటే, నీటియందు బాప్తిస్మము

నీకు రక్షణ కలుగచేయుచున్నదా?, అప్పుడు సిలువ వలన ప్రయోజనం లేదు. యేసు క్రీస్తు ఎందును గురించి మరణించి యుండలేదు. అందుకే పౌలు ఏమి చెప్పాడంటే ఈ వివాదమంతా దేవుని యొక్క సిలువకు ఎవరు ప్రభావితము చేయలేకపోవుటకు. దేవుడు దీనిని గురించినాకు బోధిస్తున్నపుడు, యూదులలో వేరు వేరు తెగలున్నాయని, వారు పర్వతాలలో నివశించేవారని, వారు నీటియందు బాప్తిస్మము ఇచ్చుటను ఆచరిస్తున్నారని నేను తెలుసుకొన్నాను. ఇక్కడ నుండే యోహాను అను బాప్తిస్మము ఇచ్చువాడు వచ్చాడు. ప్రత్యేక తెగకు చెందిన ఈ యూదులు దేవుని గురించి విన్నారు. ఈ విషయంలో ఆయనను అనుసరిస్తున్నారు. యేసు క్రీస్తు తనకు తానుగా పొందిన నీటి యందు బాప్తిస్మమును పరిశీలిస్తే, ఈ యూదులు ఆ విధానాన్ని అనుసరిస్తున్నారని తెలుస్తుంది. ఇది అంతయు దేవుని యొక్క శిలువ ముందు జరుగుతుంది.

నీటి యందు బాప్తిస్మమును గురించి తెలుసుకొనే ముందు, యేసు క్రీస్తు ఇది సరియైనదని ఎందుకనగా యోహాను తనకు నీటియందు బాప్తిస్మము ఇచ్చాడని చెప్పాడు.

మత్తయి సువార్త 3:14,15 పరిశీలిస్తే

"అందుకు యోహాను --నేను నీచేత బాప్తిస్మము పొందవలసినవాడనై యుండగా నీవు నా యొద్దకు వచ్చుచున్నావా? అని ఆయనను నివారింపజూచెను గాని యేసు -- ఇప్పటికీ కానిమ్ము, నీతి యావత్తు ఈ లాగు నెరవేర్చుట మనకు తగియున్నదని అతనికి ఉత్తరమిచ్చెను గనుక అతడు ఆలాగు కానిచ్చెను."

యేసుక్రీస్తు చెప్పిన పై మాటలుచూస్తే అది నీతివంతమైనదని తెలుస్తుంది. ఇక్కడ ఒక పాపము చేయని వ్యక్తి స్వర్గములోనున్న తన తండ్రిని అనుసరించుటకు నీతిమంతముగా తన పనిని నెరవేర్చాడు. ఇప్పుడు యేసు ఎన్నడును నీటియందు బాప్తిస్మము ఇచ్చియుండలేదు. కానీ ఆయన శిష్యులు చేశారు.

యోహాను సువార్త 4:1,2 ఈ విధంగా చెబుతుంది.

"యోహాను కంటె యేసు ఎక్కువ మందిని శిష్యులనుగా చేసికొని వారికి బాప్తిస్మమిచ్చుచున్న సంగతి పరిసయ్యులు వినిరని ప్రభువునకు తెలిసినప్పుడు ఆయన యూదయ దేశము విడిచి గలిలియ దేశమునకు వెళ్లెను. అయినను యేసే బాప్తిస్మమియ్యలేదు గాని ఆయన శిష్యులిచ్చుచుండిరి."

యేసు ఎవ్వరికిని నీటియందు బాప్తిస్మము ఇచ్చియుండలేదు ఎందుకంటే ఆయన బాప్తిస్మము పరిశుద్ధాత్మ వలన జరిగినది. మీరు అర్థం చేసుకున్నట్లయితే నీటి యందు బాప్తిస్మము అనునది ఒక వ్యక్తి చేసిన పాపములను కప్పిపుచ్చుటకు సూచక క్రియ. ఆనాటి యూదుల కాలంలో (శిలువ ఎదురుగా) నీటి యందు బాప్తిస్మము ఇచ్చేవారు, వాటిని చట్టపరమైనవిగా ఆమోదించేవారు, ప్రపంచవ్యాప్తంగా దేవునికి గుర్తుగా, దేవుడుఒక్కడే అనియు, ఆయన మాట నిజమని, ఆయన ఒక పాపియైన మనిషిని నీటిద్వారా కప్పియుంచునని. అయితే నోవహు ఆయన కుటుంబము ఇందు నుండి మినహాయింపబడ్డారు. శిలువ వేయబడిన తరువాత మన విషయంలో ఆ ప్రకారమే జరుగుతుంది. యేసు క్రీస్తు మనము నీటియందు బాప్తిస్మము పొందవలసియున్నదని చెప్పాడు, కాని మనము పరలోక జీవితము కొరకు అది అవసరమని మనము చెప్పినపుడు, మనం వాస్తవంగా శిలువ శక్తికి వ్యతిరేకంగా ఉన్నాము.

అపోస్తలుడైన పౌలు కొందరికి నీటియందు బాప్తిస్మమిచ్చాడు. ఏసుక్రీస్తు అట్టి బాప్తిస్మమును

ఎవ్వరికి ఇవ్వలేదు, కానీ ఆయన ఏమి చెప్పాడంటే ఇదియంతయు నీతిని నెరవేర్చుటకు చేయవలసియున్నదని చెప్పాడు. మనం ప్రత్యక్షంగా చూశాం శిలువపై యేసుక్రీస్తుకు ప్రక్కన ఉన్న మనిషని ఉద్దేశించి ఈ మనిషి తనతోపాటు అదేరోజు స్వర్గంలో ఉంటాడని, అతడు రక్షించబడ్డాడు, కానీ నీటియందు బాప్తిస్మమును పొందియుండలేదు. అతడు భూమి మీద తన యొక్క విశ్వాసాన్ని వేరొక వ్యక్తి ముందు ఒప్పుదల అయినాడు. ఈ మనిషి చనిపోయి నరకమునందలి పై భాగమునకు అనగా అబ్రహాము యొక్క వక్షస్థలమునకు పోయినాడు. ఈ ప్రదేశంలోనే అబ్రహాము మరియు ఇతరులు నివశించారు. యేసుక్రీస్తు శిలువపై మరణము పొంది నరకము యొక్క దిగువ భాగమునకు పోయి న్యాయపరముగా మానవులకు శతృవులైనవారినుండి చావు, నరకలోక తాళములను తీసుకొన్నాడు. ఆయన అప్పుడు అబ్రహాము వక్షస్థలముపై గల వారిని నరకమునుండి పూర్తిగా విమోచనము గావించినాడు. భూమి మీద కొందరు స్వర్గమునకు పోవటం మనము చూస్తుంటాము. ఏసుక్రీస్తు ప్రక్కన చనిపోయిన యీ మనిషి విమోచనము పొందినవారిలో ఒకడైయున్నాడు. యేసుక్రీస్తుకు మరియొక వైపున మరణము పొందినవాడు, యేసుక్రీస్తును ఎగతాళి చేసినవాడై నేటి వరకు నరకంలో దిగువ భాగములో ఉన్నాడు. దయగల దేవుని యొక్క శక్తి శిలువ వద్ద ఉన్నది. అంతేగాని శిలువకు ముందుగాని తరువాతగాని నీటి యందు బాప్తిస్మము పొందుటలో లేదు.

మనిషి తను పొందిన జ్ఞానముతో "నీటి యందు బాప్తిస్మము" ను ఒక ఉపకరణముగా చేసుకొని "మేము వేరు వారము" కాబట్టి శిలువ ద్ద జరిగిన విషయములు ప్రక్కదారి పట్టించటం ఒక చెడు సాంప్రదాయాన్ని సూచిస్తుంది. రాబోవు మచ్చలేని చర్చి ఈ విధంగా చేయదు. దేవుడు అర్థవంతముగా చెప్పిన ఆయన వాక్యమునందు ప్రవహిస్తుంది. అది ఏ విధంగా జరుగుతుంది? బలము వలన గానీ శక్తివలన గానీ కాదు. పరిశుద్ధాత్మ నిజం పలుకుతున్నందువలన. దేవుని ప్రజలు వాస్తవమునకు దగ్గరగా తేబడతారు. తన్ను వానిని మనము మన న్యాయ విధుల నుండి బయటకు పంపి అప్పుడు మనము ధైర్యముతో దేవునితో ముందుకు నడుద్దాం. నీటి యందు బాప్తిస్మము అనేది సూక్ష్మముగా నీతి క్రియ. దానిని మనం నెరవేర్చాలి. అది ఏసు క్రీస్తు శరీరమును విభజించుకు ఒక పరికరము కారాదు.

## ఆకర్షణీయమైన మాటలతో కొందరిని దేవుని పాదపీఠము వద్దకు నడుపుట, మోసపూరితంగా గోతిలో పడవేయుట లాంటిదే

నన్ను తప్పుగా అర్థం చేసుకోవద్దు, బలిపీఠపు పిలుపులు కొన్ని సందర్భాలలో ఎక్కువగుచున్నవి. ఆ విషయంలో మనం జాగ్రత్తగా యుండి యుండవలెను. ఎందుకంటే ఈ సంప్రదాయం మనలను ఒక పెద్ద గోతిలో పడవేస్తుంది. దేవుడు పరలోక రాజ్యమునకు సంబంధించి, రక్షణ పనివారల గురించి నాకు బోధించేటప్పుడు, ఆయన నన్ను ఎన్నో చర్చిలకు తీసుకుపోయాడు. నాకు ఒప్పుదలకు సంబంధించిన గోతులను చూపటానికి. నేను ఆ గోతులను గురించి తెలుసుకుంటున్నపుడు నేను మరింతగా తెలుసుకున్నాను. అది చాలా తెలికైనది. నేను ఆ విధమైనటువంటి గోతులను గురించి తెలుసుకొను సమయంలో వీనినన్నియు దేవుడు నాకు వేరు వేరు చర్చిలలో చూపుతున్నాడు. నేను వాటిని గూర్చి ధ్యానిస్తూ, నేను మోయగలదానికన్నా

ఆయన ఎక్కువ ఇస్తున్నాడని దేవునితో చెప్పుచున్నాను. లేఖనములలో చెప్పిన విషయములను ఆయనకు గుర్తు చేస్తూ, ఆయన ఆ విధంగా చేయరాదని భావిస్తున్నాను. నేను ఎదుర్కొంటున్న సమస్యలను జయించుటకు ఏదో ఒకదానికొరకు నేను ఎదురుచూస్తున్నాను.

నేను ఆ సందర్భంగా నాకు తెలిసిన ఒక చర్చి వేరొక వ్యక్తి వద్ద ఒప్పుదల విషయంలో సరియైన ఆలోచన కలిగియున్నదని గ్రహించాను. ఈ విషయానికి సంబంధించి వారికి పూర్తిగా తెలియదు, కానీ వారొక సరియైన ఆలోచన కలిగియున్నారని తెలుస్తుంది. నేను ఆదుర్దా చెందుతుండగా దేవుడు నాకు చూపుతున్నాడు, నేను ఆయనతో అన్నాను. "ప్రత్యేకమైన యీ వర్గాలతో వ్యవహరించకముందే" ఇక్కడ అచ్చు అయిన విధంగా కాకుండా అడుగుతున్నవిధంగా అన్నాను.

దేవుడు, ప్రత్యేకమైన యీ చర్చితో వ్యవహరించులాగున, నా పొరుగునయున్న జాన్ అని పిలువబడే వ్యక్తి ద్వారా నడిపించాడు. అప్పుడు దేవుడు నాకు స్నేహితుడైన ఒకరిని చూపాడు, ఆయన జాన్ హాజరును గురించి ఒక సందర్భంలో నాకు తెలియపరిచాడు. ఎంతో కాలాన్ని జాన్ ఒకే ఒక్కసారి చర్చికి వెళ్లాడు. ఈ మనిషి ఎప్పుడూ పెద్దదైన ఒక బలిపీఠం వద్ద కూర్చుంటాడని నాకు చెప్పారు. అతిదిగా వచ్చిన బోధకుడు చర్చిలో ఒకడు రక్షింపబడవలసి యున్నదని తెలుసుకున్నాడు. అతడెవరో ఆయనకు తెలుసునని నేను అనుమానించాను. జాన్ ఎప్పుడూ ముందుకు వెళ్ళలేదు. జాన్‌కు సంబంధించిన ఈ సమాచారము నా స్నేహితుడు నాకు తెలియచేసిన పిమ్మట, ప్రభువు ఈ విషయాలు నాకు తెలిసియుండవలెనని. ఈ సమయంలో నేను ఒక రాత్రి ఒక దృశ్యాన్ని చూచాను.

ఒక వ్యక్తి వేదికకు దగ్గరగా ఒక కుర్చీలో కూర్చుని ఉండటం చూచాను. పియానో ప్రజలను రమ్మని పిలుస్తుంది. "నా మాదిరిగానే నేనొస్తాను...నేనొస్తాను". పాస్టరు గారికి దగ్గరగా వేదిక ఉంది. పాస్టరు గారు రావలసియున్నదని చెబుతున్నాడు. ఎవరినైతే నేను చూస్తున్నానో అతడు ముందుకు పోవుటలేదు.

అదృశ్యంలో, ఆ మనిషి ఎందుకు ముందుకు పోవుటలేదో దేవుడు చూపుటలేదు. అది ఆయన యొక్క వ్యక్తిత్వమా లేక అధ్యాత్మిక పలుకుబడా? పరిశుద్ధాత్మ వలన పాస్టరు గారు ఆ వ్యక్తి యితడే అని తెలుసుకున్నాడా? అయి ఉండవచ్చు. ఏమైనప్పటికీ మనము చూడవలసిన విషయము, దేవుడు నాకు చూపుతున్న విషయము ఏమంటే ఆ పాస్టరుగారి వద్దకు వెళ్ళి, ఆయనను అడిగి చేయవచ్చు లేక ఆ గదిలో ప్రతివారిని అడిగి చేయవచ్చును. దేవుడు ఇటువంటి సంప్రదాయము అనగా ప్రజలను మభ్యపెట్టి (ఈ పద్ధతి కొంతవరకు సరే అని ఒప్పుకున్నప్పటికి) ప్రత్యేకంగా ఈ చర్చిలో తప్పు పద్ధతిలో రక్షణ యివ్వటం జరుగుతుంది. అందును గురించి కొందరు విశ్వాసులు ఇప్పటికీ నరకంలో ఉన్నారు. ఏ కారణం చేతనైననూ వారు ముందుకు పోవుటకు ఇష్టపడుట లేదు.

ఈ వ్యక్తి కొద్ది సంవత్సరముల క్రితం మరణించుట జరిగింది. నేను ఇప్పటికి ఇతడు నరకంలోనే ఉండియుంటాడని నమ్ముతున్నాను. భయంకరమైన ఆలోచన ఔనా? కాదా? నేను యీ మాటలు వ్రాయుటకు కూడా ఇష్టపడుట లేదు. ఈ వ్యక్తిని నేను ఎరుగుదును. మీరు చెప్పండి నేను నిజమా? కాదా? ఇక్కడ ఒక కారణముంది, అతడొక విశ్వాసి అని నేను నమ్ముతున్నాను అతడు రక్షణకు వేరొకరి ముందు ఒప్పుదల కాలేకపోతున్నాడు ఎందుకనగా ఇటువంటి ప్రత్యేకమైన

సంప్రదా యముల వలన, చర్చిలలోను సువార్తీకుల సేవలను అర్దంచేసుకొనలేకపోవుట వలన.

ఒక దర్శనంలో, దేవుడు మరియొక్క వ్యక్తిని చూపాడు, అతడిని నేను జో అని పిలుస్తాను, అతడు జీవించి ఉన్నాడు. జాన్, ఎవరిని గురించి నేను మాట్లాడుతున్నానో అతడు చనిపోయాడు. దర్శనంలో వీరిద్దరూ ఒకే ద్వారం ద్వారా పోవలసిన సమస్య కలిగియున్నారు, స్వభావసిద్ధంగా అది అసంభవము. దర్శనంలో నేను బ్రతికియున్న వ్యక్తి (జోని ప్రవేశం గుండా లాగటం అసాధ్యముగా ఉంది. ఆ దర్శనంలో జాన్ అని నేను ఎవరినైతే పిలుస్తానో అతడిని ఆ ప్రవేశ ద్వారం గుండా లాగుటకు ఎవరూ లేరు.

జాన్ విషయము మరల వెనకకు వెళ్లి చెప్పేదేమంటే అతడు ముందుకు పోవుట లేదు. అతిధిగా వచ్చిన బోధకుడు సరియైన ప్రశ్నలను అడిగియున్నాడు. అతడు జాన్‌ను బయటకు లాగగలడు. నాకు తెలిసియున్న జో (దర్శనంలోని జీవించియున్న వ్యక్తి) ఆ చిన్న పట్టణంలో ప్రతి చర్చికీ వెళ్లెవాడు. అతడు ఆ చర్చీలకు కొంత కాలము హాజరైనాడు, అదే చర్చికి జాన్ కూడా హాజరయ్యేవాడు అతడేనా అని ఇతడు పరిశోధిస్తున్నాడు. ఈ దృశ్యము ద్వారా నేను తెలుసుకొన్నదేమంటే అతడు రక్షింపబడలేదని. సమాజంలో అతడియొక్క స్థితి, వ్యక్తిత్వములను గూర్చి నాకు తెలుసు. అతడు ముందుకు ఎందుకు పోడో తెలియదు. అతడు ప్రయత్నం చేసి చూశాడు కొన్ని చర్చిలలో వేదికలు ఉన్నాయోమోనని, నా మనస్సులో నేను నిర్ణయించుకున్నాను. ఈ వ్యక్తిని ఒకమారు దర్శించి అతడి నుండి ఒప్పుదల పొందాలని ఈ వివరాలన్నింటిలోకి పోకుండా, అతడి సమాధానము బలమైనది "ఔను" దేవునికి స్తోత్రము.

నేను స్పష్టంగా చెప్పదలచుకున్నాను అధ్యాత్మిక పలుకుబడి గల ఒక వ్యక్తిని యేసునందు అతడికి గల ఒప్పుదాల బట్టి ఉంచుతుంది. ఆ రాత్రి సమయాన చూచిన దృశ్యం.

అక్కడొక పరుపుపైన ఒక స్త్రీ, పురుషుడు కూర్చుని ఉన్నారు. వారితో మాట్లాడాలని వారి ముఖాలపైకి వంగాను. వారిని పదే పదే ఈ ప్రశ్నలు అడిగాను "యేసు దేవుని కుమారుడని మీరు నమ్ముతున్నారా? వగైరా" "దేవుడు యేసును మృతులలో నుండి లేపెను అను విషయం మీరు నమ్ముతున్నారా?" ప్రతి ప్రశ్నకు వారు సమాధానం చెప్పటానికి ప్రయత్నిస్తున్నారు కానీ మాట్లాడలేక పోతున్నారు. నేను వారికి ఇబ్బంది కరముగాయున్నానని భావించి, వారు నానుండి తొలిగిపోతున్నారు. నేను వారి ముఖముపైకి చూచి మీ వద్దనుండి "ఔను" లేక "కాదు" అనే సమాధానం మీ నుండి కావాలి అని నేను వారితో అన్నాను. చివరిగా వారిని ఒత్తిడి చేసి అడగగా వారు పెద్దగా "ఔను" అని చెప్పారు. వారు పరుపు పై నుండి లేచి వెళ్లినారు. కావున విమోచన పొందినారు.

ఆత్మ సంబంధ విషయాలు పైకి వచ్చి నిజమైన ఒప్పుదలను ముందుకు తెస్తాయి. క్రైస్తవులు, వారు నమ్మినా, నమ్మకపోయినా వారు ఒక యుద్ధంలో ఉన్నారని తెలుసుకోవలసింది. ఆ యుద్ధం ఆత్మ సంబంధమైన రాజ్యమునకు సంబంధించినది.

వేరొక సాక్ష్యాన్ని నేను మీతో పంచుకోదలిచాను. రక్షణకు సంబంధించిన మొట్టమొదటి టేపును నేను ఒక పాస్టరు గారికి యిచ్చాను. ఆ టేపులు విన్న తరువాత, ఆ పాస్టరు గారు నాతో ఏమి చెప్పాడంటే నేను "మిక్కిలి పిడివాదము" వాడినని,అతడు నాకు వ్యతిరేకముగా ప్రత్యక్షంగా ఒక సంఘము ముందు చెప్పాడు. పరిహాసమునకు చెప్పునదేమంటే, అతడి సాక్ష్యము, నేను చెప్పిన విషయము నిజమని చూపుతుంది. నేను దానిని ఉన్నది ఉన్నట్లుగా మీకు ఇవ్వలేను, కానీ

మీరు యీ బొమ్మ నుండి తెలుసుకొనగలరు.  అది ఇక్కడ వుంది.

అతడు సైన్యములో ఒక ద్వీపములో పనిచేస్తున్నాడు. అతడు ఒక మత విశ్వాసాన్ని ఒప్పుదలతో పునరుద్ధరించుటకు పోవుచున్నాడు.  అతడు అన్నాడు అది ఎన్నిటికి అంతము కాదు అని. అతడు చాలా సార్లు వెనకకు తిరిగి పోయాడు.  అతడు వేదిక వద్దకు వచ్చినపుడు, ముందుకు పోవాలని ప్రయత్నిస్తాడు కాని, ఏదో అతడి కాలుకు అడ్డుపడుతుంది.  ఎలాగంటే బంకతో నేలకు అంటుకున్నట్లు.  అందువలన అతడు వెనక భాగముననే ఉన్నాడు.  చివరిగా ఒక రాత్రి ఆయనకు పులుపు వచ్చినపుడు ఆయన ముందుకు పోవాలనుకుంటాడు.  కాని అతని పాదాలు నేలకు అతుక్కుపోతుందినని.  ఒక  పాస్టరుగారు వచ్చి, ఆయన భుజము పై చెయ్యి ఉంచి అడిగాడు "నీవు ముందుకు పోవాలనుకోవటం లేదా?  యేసు వలన నీవు రక్షింపబడాలని నీకు లేదా? అని అతడు అందుకు "అవును" అని సమాధానమిచ్చాడే, వెంటనే అతడి పాదాలు విడుదల పొందినవి. అతడు వేదిక పైకి వెళ్లి దేవునితో అద్భుతమైన అనుభవాన్ని పొందాడు.

స్పష్టంగా చెప్పాలంటే, అతడు వేరొకని వద్ద యేసుక్రీస్తు ప్రపవచాన్ని రక్షించుటకు వచ్చిన రక్షకుడుగా నమ్మి ఒప్పుదల అయినందున, అతడు రక్షింపబడుటయే కాక, విడుదల పొందినాడు. అతడి యొక్క రక్షణ నిజముగా జరిగినదని అతడు గుర్తించకపోవటము ఎంత అవమానకరము? ఆ విదంగా చేసినందుకు అతడు తన యొక్క న్యాయవిధిని వదిలివేసియుండినది.

ఈ సాక్షాలనుండియు, వేదిక పిలుపులు మొదలగువానినుండి మీరు తెలుసుకోవలసింది, మనిషి యేర్పాటుచేసిన సంప్రదాయాలు, దేవుని శక్తి ముందు ఎందుకు పనికిరావని, నిజమైన ఒప్పుదల అంటే ఏమిటి? అనే పత్రికలో మీరు తెలుసుకొనియేయున్నారు.  "నా కుమారుడు చేయనిదానిని, నా వేదిక వద్ద మీరు యేమి చేయబోవుచున్నారు? " గతంలో యిచ్చిన సాక్ష్యాలు, యీ విషయంలో విస్తరించి, అర్థం చేసుకొనలేకపోవుట వలన ఒక పెద్ద గొయ్యి యేర్పడబోతున్నదని, పెక్కు చర్చిలలో ఆచరించబడుచున్న సంప్రదాయం, సువార్త సేవలు నిరూపణ అయియున్నవి. ఈ వ్యాసం ముగింపు సందర్భంగా నేను చెప్పేదేమంటే తండ్రి క్రైస్తవులుగా ఉన్న మేము పరిస్థితులను గుర్తించి వేరొకరిని ప్రవేశించుటకు వీలులేని ఆ మార్గము నుండి లాగుటకు ఆత్మసంబంధమైన న్యాయవిధుల నుండి మాకు ఆటంకములు కలుగ కుండా చూడవలసినది."

## దేవుడు ఆ సమస్య నాకు ఎంత దగ్గరగా ఉందో చెప్పాడు

దేవుడు నాకు బోధించిన రక్షణకు సంబంధించిన విషయాలు ఎంత తీవ్రంగా ఉంటాయో నేను తెలుసుకోవటానికి ఆయన నాతో ఎంతో కాలం పనిచేశాడు.  చర్చిలో వాటి తీవ్రతను గురించి నేను తెలుసుకున్నాను.  మొత్తం మీద, కానీ ఆ సమస్య నాకు ఎంత దగ్గరగా ఉందో నేను తెలుసుకొనలేకపోయాను స్వయంగా.

దేవుడు నాకొక కల యిచ్చాడు, ఆ కలలో, ఒకానొక వీధిలోగల ఒక చర్చిలో నేను నేను పాల్గొనాల్సి వుంది.  అది జరిగిన తరువాత నేనొక స్త్రీతో మినిస్ట్రీ చేయాల్సి వుంది.  ఇది చాలా ఉత్సాహంగ ఉందని నేననుకున్నాను.  కనుక నేను ఆ పట్టణంలోని ఆ వీధికి పరిశీలిస్తే ఎక్కడా కూడా నాకు చర్చి కనిపించలేదు.  నేను ఆలోచించాను. "మంచిది, నా కొచ్చిన కల గుర్తుంచుకోదగినది" అనుకున్నాను.  నేను ఇంటికి తిరిగి వచ్చాను.  వెంటనే ఆ కలను గురించి మర్చిపోయాను.  ఆరు నెలల తువాత, వారు స్థాపించబోవు ఒక చర్చిలో మాట్లాడవలసినందిగా

కొందరు స్నేహితులు నన్ను అడిగారు. ఔను అది ఆ వీధిలోనే ఉంది.

అది నన్ను ఎంతగానో ప్రేరేపించింది. అప్పుడు నేను ఆ కలను గుర్తుకు తెచ్చుకున్నాడు. నేను వాటిని కొట్టివేయదలచలేదు. అంత్య దినాలకు సంబంధించి దేవుడు నాకు చూపిన కొన్ని విషయాలను నేను ఆ చర్చిలో పంచుకున్నాను. చెప్పవలసిన విషయములు ఏమియు లేక రక్షణకు సంబంధించి దేవుడు నాకు చూపిన కొన్ని విషయాలు వారితో పంచుకున్నాడు. త్వరలో ఆ వేపు పూర్తయింది. ఆ స్త్రీ కొరకు ఎదురు చూస్తూ కూర్చున్నాను. గతి అంతా ఖాళీ అయిపోయింది, నేను ఆలోచిస్తున్నాను. "ఇదేమిటో నాకు అర్థం కావటం లేదు. నా కలలోని మొదటి భాగం నిజమైంది. ఆ స్త్రీ ఎక్కడ?" నేను నా కారువద్దకు పోవుటకు సిద్ధపడుతున్నాను. నా కారు పార్కు చేసియున్న ప్రదేశానికి వచ్చాను. నా ప్రక్కనుండి వెక్కి వెక్కి ఏడుస్తూ ఒక పిలుపు వినిపించింది. ఏమంటే రాయ్ నేను రక్షింపబడ్డానో లేదో తెలియదు."

నేను నిర్ఘాంతపోయాను, ఎవరు నన్ను ఈ విధంగా అడిగింది అని "ఏమనుకుంటున్నావ్'.

ఏడుస్తూ ఆమె నాతో అన్నది "నేను రక్షింపబడ్డానో లేదో నాకు తెలియదు."

నిజంగా ఆమె, నేను హాజరగుచున్న ప్రార్ధనా కూటమిలో నాకు ప్రక్కన ఉండేది. నేను పెరిగి పెద్ద అయినప్పడినుండి ఆమె ఆ చర్చిలో ఉండి అంతేకాక మేము ఎన్నోసార్లు కలిసి ప్రార్ధన చేశాము. ఆమె ప్రస్తుతం ఇక్కడ ఉంది, వంశములో లేకుండా, చిన్నపిల్ల వలె ఏడుస్తూ దేవుడు నాకు ఏమి చెప్పాడో నేను తెలుసుకున్నవాడినై నేను ఆమెను అడిగాను. "యేసు ఆమె పాపముల కొరకు మరణించి దేవుని కుడివైపున కూర్చుండలేదా?" ఆమె ఏడుస్తూ సమాధానం చెప్పింది. "అవును" అని.

ఆమె నా ముందు ఒప్పుదల అయి ఏడ్పు వెంటనే ఆపివేసింది. నేను అన్నాను "నీవు రక్షింపబడినావు" అని.

వాస్తవంగా ఆ కలను గురించి నేను అసలు మరచిపోయాను. ఇంటికి వెళ్లేసమయంలో ఆలోచిస్తే ఆమె ఒక స్త్రీ అయియున్నది. నేను నా తల్లితో ఈ స్త్రీ విషయమై అడిగాను ఎందుకంటే వారు ఒకరికొకరు బాగా తెలిసిన వారు కొన్ని ప్రదేశాలకు వెళ్లివచ్చినవారు. నేను యీ పరిస్థితిని గురించి అర్థంచేసుకోవటానికి ప్రయత్నిస్తున్నాను. ఆమె ఫుల్ గాస్పెల్ మీటింగ్సు అనే ప్రదేశానికి రక్షణ పొందుటకు తరచుగా ఆమె పోతుందని తెలుసుకున్నాను. తరచుగా ఆరుస్తూ ఉండేది. అప్పుడు నేను తెలుసుకున్నాను దేవుడు నాకు, యీ వ్యక్తి నిజంగా రక్షింపబడియుండలేదు అని. అందుకని ఒప్పుదల సమయంలో ఆమె ఏడ్వటం వెంటనే ఆపివేసింది. ఆమె ఎన్నోమార్లు ఎన్నో ప్రదేశాలకు ప్రార్ధన కొరకు వెళ్లినప్పటికి ఫలితము లేదు.

ఆమె తన ఆత్మలో ఏదో ఒక విషయంలో తప్పు జరిగియుంటుంది అని భావించింది. ఆమె ఎక్కువ బయట తిరిగే వ్యక్తి కాదు, నిదానస్తురాలు. ఈ సమస్య దేవుని నమ్ముకున్న వారు రక్షణ విషయంలో ఎంత పెద్దవారైనప్పటికి, నాతో ఎంతో దగ్గరగాయున్నప్పటికీ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. నా దేవుడు నెమ్మదిగా ఒత్తిడి తెస్తున్నాడు, ఏమంటే నాలోని పాత ఆలోచనలు తీసివేయమని "అప్పుడు నిజంగా ఈ సమస్య అంత తీవ్రమైనది కాదని". నేను ఈ సమస్య తీవ్రతను చర్చిలలో అంత తీవ్రంగా తీసుకోలేదు ఎందుకంటే ఆ విషయాలను గురించి వ్యవహరించదలచుకోలేదు.

## దేవుడు అన్నాడు "మతం" అని!

ఒక సమయంలో ఒక పాస్టరు గారు నాతో చెపుతుండేవాడు, ఆయన వద్దకు ఒక వ్యక్తి వచ్చి యేసును గురించి, బైబిల్‌ను గురించి, దేవుని గురించి మాట్లాడాలన్నాడట. ఈ పాస్టరు గారు చాలా మంచివాడు, లేఖనముల ద్వారా ఇతరులను దేవుని వద్దకు నడిపిస్తున్నాడు. వారు చాలాసేపు మాట్లాడిన పిమ్మట యీ పాస్టరు గారు రక్షణ కొరకు ప్రార్ధించుటకు ప్రయత్నం చేశాడట. ప్రతిసారి పాస్టరుగారు ప్రార్ధనచేయుటకు ప్రయత్నించటం, ఆ వ్యక్తి క్షమించండి ప్రార్ధించవద్ద అంటున్నాడట. ఆ వ్యక్తి పాస్టరుగారితో యేసుక్రీస్తును వివాహము చేసుకొనుటకు గానీ ప్రార్ధించుట కొరకు గాని తాను సిద్ధముగా లేవని చెప్పాడట. పాస్టరుగారు ఆ వ్యక్తికొరకు ప్రార్ధించి ఆయనను రక్షించుటకు ప్రయత్నిస్తే ఆ విధంగా జరగనందుకు పాస్టరుగారు ఎంతో బాధపడ్డాడు. ఇక్కడ ఒక విషయం గుర్తించండి, ఈ వ్యక్తి యేసుక్రీస్తును నమ్మాడు నిజంగా అతడెవరో తెలుసుకున్నాడు. ఈ విషయం అతని మాటల ద్వారా తెలుస్తుంది.

పాస్టరుగారు ఈ విధంగా జరిగినందులకు ఎంతగానో విచారించి దేవుని అడిగాడు ఎందుకు అలాగున జరిగింది అని? ఈ విషయంలో ఆయన ఎందుకు తప్పిపోయాడు. ఈ పాస్టరుగారు యీ విషయాలన్నింటిని నాతో చెబుతూ, తాను ఒక కలగన్నానని చెప్పాడు.

ఈ కల పాస్టరు కటుంబానికి చెందినట్టిది. వారు ఒక కాథలిక్ చర్చిలో ఉంటారు. ఈ కలలో ఆయన కుటుంబ సభ్యులలో ఒకరు పాపం చేశారు, కాబట్టి యీ సభ్యుడు తాను చేసిన పాపమునకు గాను ఆరాధనకు అనుమతించబడుటలేదు. ఆ కల నిజంగా చాలా చిన్న కల. నేను నా పాస్టరు గారిని, ఈ కల ఏమి సూచిస్తుంది అని అడిగాను. అతడు అన్నాడు "అది మతం అయియున్నది" "మతం" అనే ఒక్కమాట కలను గురించి వివరించింది.

ఆ వ్యక్తి నేను యుసును వివాహనము చేసుకొనుటకు సిద్ధముగా లేను అని చెప్పినమీదటనైనా ఈ పాస్టరు గారు యీ ప్రశ్నను వేసి ఉండాల్సింది "నీవు నిజంగా ఏమి నమ్ముతున్నావో నేను తెలుసుకోవాలని ఉంది" అని ఆ విధంగా ఆ వ్యక్తి వద్ద నుండి ఒప్పుదల పొందియుండవలసింది. ఆ పాస్టరు గారు అర్ధముచేసుకొని ఉన్నట్లయితే ఆ వ్యక్తి యొక్క మతపరమైన ఆలోచనలు తెలుసుకొని ఆ వ్యక్తితో "నీవు రక్షణ పొందినపుడు నీవు యేసు క్రీస్తును వివాహము చేసుకొనుటకు సిద్దపడుదువు" అని ఉండాల్సింది. ఆ పాస్టరు గారు ఏమని నమ్మాడంటే ఒక వ్యక్తి రక్షణ పొందుటకు మరల మరల ప్రార్ధించవలసియుండ వలెనని నమ్మాడు. ఆ వ్యక్తి యొక్క మతం ఆ విధంగా జరగకుండునట్లుగా ఆపివేసింది. గుర్తుగా దేవుడు ఏమి చెప్పాడంటే ఆ వ్యక్తిది కాదు. ఆ పాస్టరు గారి మతం ఎందుకంటే పాస్టరుగారి కుటుంబాన్ని వాడుకున్నాడు, ఆ వ్యక్తి కుటుంబాన్ని కాదు లేక యెయొక్క కాథలిక్ కుటుంబాన్ని కాదు. అతడు నిజ దేవుడు.

ఈ అనుభవం ఉండి మనం ఏమి సేకరించాం? మొట్టమొదటిగా మనం అర్ధం చేసుకోవలసింది యేసు నీ రక్షకుడని, నిన్ను స్వస్థపరచువాడని, నిన్ను విమోచించువాడని లేక నీ భర్త అని. నీవు ఎంత దూరం వెళ్ళినా అది నీ నిర్ణయం. నీవెప్పుడైతే రక్షింపబడతావు అప్పుడు ఆయన నీ రక్షకుడు. ఆయన నిన్ను స్వస్థపరచినట్లయితే ఆయన నిన్ను స్వస్థపరచిన వాడవుతాడు. ఒక వధువు ఆయనను కేంద్రముగా చేసుకొని తెలియపరుస్తుంది. రక్షింపబడిన ఒక వ్యక్తి ఈ విధంగా చేయవలసి లేదు. యిక్కడ ఎంతో తేడా ఉంది.

రెండవదేమంటే కలలను ఏ విధంగా చెప్పాలి అనే లోచూపు మనకు ఉండాలి. దేవుడు చేసే

ఆత్మ సంబంధమైన విషయాలు అర్థం చేసుకోటానికి మనకు ధ్యానించటానికి ఒక మనస్సు ఉంటే దేవుడు ఏదో ఒకటి చేస్తాడు.

మూడవదేమంటే దేవుడు ఒక చిన్న నిజానికి దేవుడైయున్నాడు. ఏమి చెప్పుచున్నాడంటే అది మతమని, రక్షణ కొరకు ప్రార్థన అనేది ఒక వ్యక్తి రక్షణ కొరకని, ఆ రక్షణ నుండి మనిషిని బహిష్కరించినదని (రక్షణ కొరకు ప్రార్థన అనేది మనకు తెలుసు, అది లేఖనములలో లేదు.)

## ఒక చిన్న బాలుడు దళసరి ఆత్మతో!

23 ఫిబ్రవరి 1999న రాత్రి సమయంలో ఒక దృష్యంలో దేవుడు నన్ను చర్చిలోనికి తీసుకువెళ్లాడు. నేను అక్కడ పెరిగాను. ఆయన ఇది ఎందుకు చేశాడంటే నేను బోధించవలసినదేమిటో నాకు తెలుసునని ఆయనకు తెలుసు గనుక. ఒక యువకునిగా అక్కడ నేర్చుకొన్నాను. ప్రజలప్ల నాకున్న ప్రేమను గూర్చి ఆయనకు తెలుసు. నా హృదయాన్ని జయించటమెలాగో ఆయనకు తెలుసు. ఆ చర్చిలో ఒక భాగంలోని ఆ దృశ్యాలలో, దళసరి ఆత్మగల ఒక చిన్న బాలుడు నాకు చూపబడ్డాడు. దర్శనంలో ఆ బాలుడు చాలా చిన్నవాడు నేను ఆ బాలుడ్ని తీసుకుని, ఆతడితో మాట్లాడాలని నా మోకాలిపై కూర్చుండబెట్టుకున్నాను. ఇందుకు గురించి మనకు ఒక ఆలోచన వస్తుంది ఏమంటే ఒక యవ్వనస్తుడు ఏసు క్రీస్తును రక్షకునిగా ఏ విధంగా అంగీకరించగలడు అని. ఆ దృశ్యంలో అక్కడ ఒక చిన్న బాలుడున్నాడని, అతడు నమ్మిక గలవాడని, కానీ రక్షంపబడలేదని లేక పునరుజ్జీవింపబడలేదని దర్శనంలో విద్యా సంబంధమైన పరిసరాలలో యీ దర్శనం జరిగింది కనుక, బాలుడు చిన్నవాడైనప్పటికి, సమస్య మిక్కిలి పెద్దది.

ఆ చిన్న బాలుడి దళసరి ఆత్మను చూచేటప్పటికి నేను పొందిన అనుభవం ఒకటి నాకు గుర్తుకు వచ్చింది ఏమంటే, దేవుడు నాకు ఆ సమస్య యొక్క తీవ్రతను గురించి బోధించేటప్పుడు, రక్షనకు సంబంధించిన విషయంలో చర్చిలలో, జరిగిన యీ నా అనుభవాన్ని గురించి నేను నా మొట్టమొదటి పుస్తకములో నేను వ్రాసియుండలేదని గుర్తుకు తెచ్చుకొన్నాను. మీరు వినే ఉ ంటారు, కొందరు పాస్టర్లు రక్షింపబడనప్పటికి యేసు క్రీస్తును గురించి బోధిస్తుంటారు. ప్రజలు దేవునితో అనుభవం పొందుతారని పరిశుద్ధాత్మ వలన బహుమతులు పొందగలరని కాని పునరుజ్జీవితులు కారని నేను బోధించుచుండగా మీరు వినే ఉంటారు. నా ఆశ ఏమంటే, యీ అనుభవాన్ని గురించి చదివిన మీదట, నా ఆలోచనల గురించి తెలుసుకొన్న మీదట, మీరు అర్థంచేసుకొని, చర్చి ప్రపంచంతో సంబంధాలను త్రెంచివేయు సరియైన బొమ్మను మీరు చూడగలరు.

### అనుభవం:

నేను ఒక అంతర్జాతీయ గిద్యోనుల సమావేశానికి ఆహ్వానించబడ్డాను. ఆ రాత్రి దేవుడు ఆ సమావేశానికి హాజరుకమ్మని చెప్పాను. ఎందుకు అన్న విషయం చెప్పలేదు. ఈ సమావేశంలో ఉపన్యాసకులలో ఒకరు తన యొక్క సాక్షాన్ని ఇస్తూ, అతడు ఒక హొటలు గదిలో ఒక గిద్యోనుల బైబిలు పుస్తకం యోహాను వ్రాసిన పత్రిక పలుమార్లు చదివి, ప్రభువును చూచినట్లుగా చెప్పాడు. ఆ సమయంలో అతడు ఒక అద్భుతం జరిగి ఆల్కాహాలు ప్రభావం నుండి విడుదల పొందినాడు, అతడు ఆ విధంగా దేవునితో గొప్ప అనుభవాన్ని పొందాడు.

ఆ సమావేశం పూర్తికాగానే నేను, నా భార్య ఆయన యొక్క భార్యను ఈ దేశానికి రమ్మని ఆహ్వానించటానికి ఉత్సాహపడ్డాము ఎందుకంటే ఆమె యిక్కడ కొత్త కనుక. ఆమె తన భావావేశాన్ని జీవితానికి సంబంధించి బాగా వ్యక్తపరచింది. ఏమైనప్పటికి ఆమె ఇంగ్లీషు భాష నేర్చుకొనియుండనందున, మేము ఆమెతో బాగా వర్తమానాన్ని అందించలేకపోయాం. తరువాత నేను ఆమె భర్త అయిన ఆ బోధకునికి ధన్యవాదాలు తెలియచెప్పనుద్దేశ్యముతో, ఆయన చేతిని నా చేతిలోనికి తీసుకొని ఆయనతో మాట్లాడాను. కానీ నేను ఈ విధంగా చేస్తున్నపుడు ఆశ్చర్యకరమైన ఒక విషయం జరిగింది. నేను అతడితో ఏమి చెప్పానో నాకు గుర్తులేదు కాని నేను ఆ వ్యక్తి యొక్క మాంసమునకు ఆవలివైపున ఉన్న అతడి అంతరాళాల్లోనికి చూచాను. నాకు ఇటువంటి అనుభవం ఎప్పుడు కలిగియుండలేదు. "ఈ వ్యక్తి చూడటానికి అతడి మాదిరిగా లేదు" నేను ఏమి చూచానో ఆ గదిలో అంతా తిరిగాను, నేను ఏమి చూచాను అని ఆలోచిస్తూ. నేను క్లుప్తంగా వర్ణించి చెప్పేదేమంటే "అది ఒక గొప్ప విచారకరము" ఆ వ్యక్తి అంతరాళంలో ఉన్నది, దేవుడు ఈ విషయం చెప్పాడని నాకు తెలుసు "ఆ వ్యక్తి చూచుటకు ఆ వ్యక్తి మాదిరి లేదు" మేము ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు ఆ విషయం నేను నా భార్యకు చెప్పాను. ఆ విధంగా ఎందుకు జరిగిందో ఆశ్చర్యపోయాను.

ఆ రాత్రి దేవుడు ఆ వ్యక్తిని నాకు చూపాడు, ఆ బోధకుడిని. నేను అతని ఆత్మను చూచాను. అది చనిపోయి ఉంది. ఎంతగానో చనిపోయి ఉంది --అది మొట్టమొదటినుండి ఎంతో దళసరిగా ఉంది (ఏధెన్సు తోట).

ఆ దృశ్యం నుండి నేను మేల్కొన్నాను. దేవుడు ఆ సమావేశానికి ఎందుకు పంపాడు అని ఆలోచించాను. ఆ పరిస్థితుల యొక్క తీవ్రతను గూర్చి నేను బోధించవలసియున్నది. అంతేకాక రక్షణ పొందనివారిని గురించి, పునరుజ్జీవితులు కాని ఆత్మల గురించి, నమ్మిక గలవారిని గురించి బోధించవలసి వుంది. నేనువెంటనే ప్రార్థించాను. "ప్రభువా, నాకు అర్ధమైన విషయాన్ని వారికి ఏ విధంగా నేను చెప్పను". ప్రభువు అన్నాడు వారికి చెప్పు అది నేను ఐగుప్తీయులను విమోచించినట్లున్నది."

మీకు తెలుసు, దేవుడు ఇశ్రాయేలీలను ఐగుప్తీయుల నుండి విమోచించాడని, కాని వారిలో చాలా కొద్ది మంది మాత్రమే వాగ్దానము చేయబడిన భూమికి వచ్చారు. ఈ గిద్యోను ఉపన్యాసకుడు ప్రభువుతో అనుభవం పొందాడు, ఆల్కహాలు నుండి విడుదల పొందాడు, నమ్మికగల వాడైనాడు, కానీ అతని ఆత్మలో పునరుజ్జీవితుడైనట్లు వాగ్ధానాన్ని పొందియుండలేదు (రక్షింపబడియుండలేదు) అతడు తన యొక్క ఒప్పుదలను వేరొకరిముందు చేసియుండలేదని నాకు తెలుసు.

ఏ వ్యక్తి అయినా, యేసుక్రీస్తు యొక్క విమోచనా శక్తిని గురించి ఏ విధంగా మాట్లాడగలడు, సాక్ష్యమివ్వగలడు, ఆయనను గురించి బోధించగలడు ఆయన విశ్వాస ప్రకటనను అభ్యాసం చేయకపోయియుండినట్లయితే ? నేను పడుతున్న ఆవేదన ఇతరులతో పంచుకోవాలని ఆతృత పడుతున్నాను ఏమంటే దేవుని యొక్క విమోచన, వేరొక వ్యక్తిని స్పష్టపరచుట ఎందుకు ఆ విధంగా చేయలేకపోతున్నవని. గిద్యోనుల సమావేశంలో సాక్షమిచ్చిన ఈ వ్యక్తి నమ్మిగలవారిని, రక్షింపబడినవారితో ప్రభువుని గురించి మాట్లాడాడో, ఆల్కహాలు ప్రభావం నుండి తనను ప్రభువు విమోచించినందులకు ప్రభువుకు స్తుతులు చెల్లించాడు, ఆయన యొక్క మహిమను ఘనపరిచాడు. అతడు యేసును గూర్చి ఎంతో మాట్లాడాడు, లేఖనములను ఉదహరించాడు. అతడు ఎందుకు

పునరుజ్జీవము పొందియుండలేదో, కానీ ఏదో విషయం నన్ను బాదిస్తూ వుంది, పరిస్థితులకు సంబంధించి ఆ విధంగా ఎందుకు జరుగుతుందో నాకు అర్ధం కావటం లేదు.

నేను ఎల్లప్పుడు మీతోనూ, పాఠకులతోను గౌరవంగా ఉంటాను, నేను తప్పక సాక్షమివ్వ వలసిందేమంటే, ఒకడు ఏ విధముగా రక్షణ పొందగలడు అనే విషయంలో దేవుడు నన్ను నచ్చచెప్పినప్పటికి, నేను ఒక ఆలోచన కలిగియున్నాను. అదేమంటే ఒకడు తన పొరుగువారితో దేవుడు వారిని స్వస్థపరచినట్లు చెప్పటం అనేది విశ్వాసముతో కూడిన పని. మీరు వ్యాసం చదివినట్లయితే"దేవునికి మనం ఏ విధంగా ఒప్పుదల కావాలి" నేను వేరు విధంగా తెలుసుకున్నానని మీకు తెలుస్తుంది.

ఈ దిగువ తెలియపరచిన విషయాలు నేను వేరు విధంగా తెలుసుకున్నవి, వానిని ఇక్కడ మీతో పంచుకుంటాను, ఎందుకంటే ఇవి ప్రస్తుత విషయంతో సంబంధము కలపి గనుక, గిద్యోనుల సమావేశంలో మాట్లాడిన ఉపన్యాసకుడు విషయంలో దేవుడు కొన్ని విషయాలు నాకు చెప్పాడు, నేను నా కళ్లను తెరచి ఎందుకు ఆ విధంగా జరుగుతున్నవన్న విషయాలు స్పష్టంగా తెలుసుకోవటానికి ఆయన యొక్క సమాధానమును మీరు చదివినప్పుడు మీ విషయంలో కూడా అది వర్తిస్తుంది.

ఒక రోజున చివరిగా నేను ప్రభువును ప్రత్యేకంగా అడిగాను దేవుని యొక్క విమోచన, ఒక వ్యక్తిని స్వస్థపరచలేవా? అని అందుకు ప్రభువు అన్నాడు. "కానీ వేరొకరి విషయంలో నీవు ఆ విధంగా చేయవచ్చు" అని.

